భూభారతిపై అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

చిలిపిచెడ్/పాపన్నపేట/టేక్మాల్, ఏప్రిల్ 21 : రాష్ట్రంలో నూతనంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో భూ సమస్యలు సులభ పద్ధతిలో పరిష్కారమవుతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం చిలిపిచెడ్ మండలంలోని శీలాంపల్లి రైతు వేదికలో, పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేటలో,టేక్మాల్‌లో భూభారతిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వివాదాలు,రికార్డుల్లో లోపాలు,నకిలీ పత్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపవచ్చున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో ఆనంద్, ఏడీఏ పుణ్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు వైద్యసేవలు

టేక్మాల్, ఏప్రిల్ 21: మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడానికి గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఇటీవలి కాలంలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో భాగంగా టేక్మాల్ మండలం ఎల్లుపేటకు ఆరోగ్య కేంద్రం మంజూరైంది. భవన నిర్మాణానికి భూమి పూజ చేసినప్పటికీ ప్రస్తుతం భవనం లేని కారణంగా అద్దె భవనంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి శ్రీరాం, అధికారులు రవీంద్రనాయక్, డాక్టర్ హర్షిత వైద్యసిబ్బంది ఉన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు ..

హెచ్ఎంను సన్మానిస్తున్న నేతలు

నార్సింగి మండల విద్యాధికారి మురళీ మోహన్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

చేగుంట, ఏప్రిల్21: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, ఉద్యోగ రీత్యా చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని, చేగుంట మండల విద్యాధికారి నీరజ, తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ్డు ఎల్లం, చల్లా లక్ష్మణ్ అన్నారు. సోమవారం చేగుంట మండలం కరీంనగర్ జిల్లా పరిషత్ గజిటెడ్ హెచ్ఎం గంగారావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు.

నార్సింగిలో ..

చేగుంట, ఏప్రిల్ 21 : నార్సింగి మండల విద్యాధికారి మురళీమోహన్ సోమవారం జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జిడ్డు ఎల్లం పాల్గొని సన్మానించారు. ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, నార్సింగి మండల శాఖ అధ్యక్షుడు తీగుల్ల స్వామితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 21: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని తహసీల్దార్ మన్నన్ తెలిపారు. మండల పరిధిలోని మడూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గోపాల్ సోమవారం ఉద్యోగ విరమణ సభను చిన్నశంకరంపేటలో నిర్వహించారు. నాయకులు సదానందం, పోచయ్య, శివప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

గోపాల్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అర్జీలు త్వరగా పరిష్కరించాలి

మెదక్ అర్బన్, ఏప్రిల్21: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు.

విగ్రహాల ఏర్పాటులో సామరస్యంగా ఉండాలి

కొల్చారం, ఏప్రిల్ 21 : కొల్చారం గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్పర్సన్ బక్కి వెంకటయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివాదాస్పదమైన అంబేద్కర్ విగ్రహం, శివాజీ విగ్రహ ఏర్పాట్లకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమన్వయంతో, అన్నదమ్ములాగా పరస్పర సహకారంతో ఉండాలన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి వివాదం సద్దుమణిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్య, జాతీయ మాల మహానాడు తెలంగాణ ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జాతీ య మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం కొల్చరంలో వివాదాస్పదమైన విగ్రహాలను పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్ర సన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై గౌస్ ఇతర సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వడదెబ్బపై అవగాహన కల్పించాలి

కొల్చారం, ఏప్రిల్ 21: ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజలకు వడ దెబ్బపై అవగాహన కల్పించాలని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. దవాఖానలో అందిస్తున్న వైద్యసేవలు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం అంసానిపల్లి ఆయుష్మాన్ భారత్ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, నర్సాపూర్ డివిజన్ అధికారి సృజన, మండల వైద్యాధికారి రమేశ్, ఎంపీహెచ్ఈవో మదన్ మోహన్ ఉన్నారు.



హాజరు పట్టికను పరిశీలిస్తున్న తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మెదక్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేశ్ తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్‌వో భుజంగరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ధరణి సమస్యలు–25 పింఛన్లు 04, ఇందిరమ్మ ఇండ్లు 03, ఇతర సమస్యలు 29 మొత్తం 61 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

ఆడపిల్లలను రక్షించుకోవాలి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 21: ఆడపిల్లలను రక్షించుకోవాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ సీడీపీవో స్వరూపారాణి తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భేటీ బచావో భేటీ పడావో పోషణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో స్వరూపారాణి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది దుర్మార్గ పాలన

- అభివృద్ధిపనులు.. నిధులపై నిర్లక్ష్యం
- కేసీఆర్ సుపరిపాలనను కోరుకుంటున్న ప్రజలు
- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 21: అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన చేస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో రజతోత్సవసభపై వెల్దుర్తి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్యేలకు ఇవ్వాల్సిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని, నియోజకవర్గ అభివృద్ధి పనులు, నిధుల కోసం మంత్రులను, అధికారులను కలిసినా ఏ మాత్రం స్పందన లేదన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని, దీంతో పనులు పెండింగ్‌లో పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనను ప్రజలు అసహ్యించుకుంటూ, కేసీఆర్ సుపరిపాలనను కోరుకుంటున్నారన్నారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలతో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, రుణమాఫీ కాని రైతులు గ్రామాల్లో ఎందరో ఉన్నారని, వారి వివరాలను సేకరించి తనకు ఇస్తే కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రదాన కార్యదర్శిని కలిసి రుణమాఫీ కోసం కృషి చేస్తానన్నారు.

60 బస్సులు, 180 కార్లతో.. : ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి 60 బస్సులు, 180కార్లతో తరలివెళ్లనున్నట్లు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. సభ జరిగే స్థలం దూరంగా, ఎండలు అధికంగా ఉండడంతో పార్టీ అధిష్టానం ఇచ్చిన సూచనల మేరకు మాత్రమే ప్రజలను సభకు తరలించనున్నట్లు వెల్లడించారు. అన్ని మండలాల నుంచి వచ్చే నాయకులు, ప్రజలు ర్యాలీగా సభాప్రాంగణానికి వెళ్లాలన్నారు. వెల్దుర్తి మండల ప్రజలు ఉదయం 11 గంటలకే వెల్దుర్తికి చేరుకొని అక్కడి నుంచి అందరూ కలిసి ర్యాలీగా తరలిరావాలని సూచించారు. సమయానికి ముందే సభ ప్రాగణానికి అందరు చేరుకోవాలని, సభకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

మల్లన్నగుట్టలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని బస్వాపూర్ బ్రమరాంభ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వయంభూ శివలింగానికి వేదపండితుల మధ్య పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అశోక్ రెడ్డి, పడిగె నర్సింహులు, తోటనర్సింహులు, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పాండురంగం, రంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సిద్దిరాంలు, వడ్ల నర్సింహులు, సత్యంగౌడ్, శాఖారంశ్రీను, శ్రవణ్‌లతో పాటు మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలిగింపు

నర్సాపూర్, ఏప్రిల్ 21 : నర్సాపూర్ మున్సిపాలిటీలో పుట్‌పాత్‌పై ఆక్రమణలను మున్సిపల్ సిబ్బంది సోమవారం తొలిగించారు. పుట్‌పాత్‌పై ఏర్పాటు చేసుకున్న చిరు దుకాణాలను మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్లలో మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. కొన్ని రోజుల కింద ఆర్డీవో మహిపాల్ పుట్‌పాత్‌పై, రోడ్లపై దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది జ్యూస్ బండ్లను, టిఫిన్ సెంటర్లు, తోపుడుబండ్లను, ఫాస్ట్‌ఫుడ్ తదితర దుకాణాలను అక్కడి నుంచి తొలిగించి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు.

నర్సాపూర్‌లో తోపుడు బండిని ట్రాక్టర్‌లో తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

ప్రగతి ధర్మారం ఉన్నత పాఠశాలలో బడిబాట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

రామాయంపేట, ఏప్రిల్ 21 : బడి బయట ఉన్న పిల్లలు బడిలో చేరాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. సోమవారం రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ఉన్నత పాఠశాలలో బడిబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డీఈవో మాట్లాడారు. ప్రగతి ధర్మారం కాంప్లెక్స్ పరిధిలో బడి బయట ఉన్న పిల్లలను బడిలోకి వచ్చేలా గ్రామాల్లో ఉన్న నాయకులు, పేరెంట్స్, ఉపాధ్యాయులు బడిబాట పట్టాలన్నారు. పిల్లలకు యూనిఫారాలు, ఉచితంగా పుస్తకాలు, ఫీజుల్లేకుండా చదువులు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పాఠశాల గదులను నిర్మించిందన్నారు. ఎం పీడీవో షాజులుద్దీన్, రామాయంపేట, నిజాంపేట మండలాల విద్యాధికారులు శ్రీనివాస్, సాంగని యాదగిరి, హెచ్ఎం జయ పాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాంరెడ్డి, ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

రామాయంపేట, ఏప్రిల్ 21: ప్రభుత్వం కనీస వసతుల్లేని పిట్టల బస్తీ వాసులను పట్టించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బామణి పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా మండలంలోని ఆర్.వెంకటాపూర్‌లో పిట్టల బస్తీ వాసులతో ప్రజావాణిలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. దశాబ్దాల కాలంగా కనీస వసతులు లేక తీవ్రఇబ్బందులు పడుతున్నా వారిని ఏరాజకీయ నాయకుడు, అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్నారు. ఎండకు ఎండుతూ వానొ స్తే నానుతూ బతికే వారికి వారి కాలనీకి రోడ్డు సౌకర్యం, వీధి లైట్లు కల్పించాలన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తును అందజేస్తున్న సీఐటీయూ నాయకురాలు బాలమణి

బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబడ్దార్

శివ్వంపేట, ఏప్రిల్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి శివ్వంపేటలో ఒక్క అభివృద్ధి పనిచేయలేదని, శివ్వంపేట అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మాజీ జడ్పీటీసీ పబ్బుమహేశ్‌గుప్తాతో కలిసి మాట్లాడారు. మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా రూ. 2లక్షల సొంత ఖర్చులతో పెద్దచెరువు కట్ట రోడ్డుకు మరమ్మతులు చేస్తుంటే సహకరించాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, గ్రామకమిటీ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రవినాయక్, సీనియర్ నాయకులు రామాగౌడ్, బాసంపల్లి పోచాగౌడ్, వంజరి కొండల్, పంబాల సంతోశ్, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్

అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య

రామాయంఏట, ఏప్రిల్ 21 : అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రామాయంపేట మండలం అక్కన్నపేట కోళ్ల ఫారం వద్ద సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. హవేళీగనపూర్ మండలం మద్దలవాయి గ్రామానికి చెందిన తంత్రి సిద్ధిరాములు (55) ఇద్దరు కుమార్తెల పెండ్లిండ్లు చేశాడు. దీంతో రూ.5 లక్షల అప్పులు అయ్యాయని అప్పుల బాధ తీర్చలేక కోళ్ల ఫారంలో పనికి కుదిరినట్లు కుటుంబీకులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక కోళ్లకు వేసే రసాయన మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ విషయమై రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు భాషను కాపాడాలని వినతి

చేగుంట, ఏప్రిల్ 21: రోజు రోజుకూ తెలుగు భాష కనుమరుగు అవుతున్నదని, దానికి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రచయితల వేదిక మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొడబోయిన తిరుపతి అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ అడిషనల్ కలెక్టరేట్‌లో సోమవారం ఏవో యూనూస్‌కు తెలుగుభాషను కాపాడాలని, తెలంగాణలో డిగ్రీ వరకు తెలుగు భాషను అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జిల్లా మహిళ కార్యదర్శి ఉప్పల పద్మ ఉన్నారు.

ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న తిరుపతి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చిలిపిచెడ్,ఏప్రిల్ 21: ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చిలిపిచెడ్ మండలానికి వచ్చిన ఎమ్మెల్యే చండూర్ గ్రామాలకు చెందిన స్మాయిల్‌కు రూ.9500, గుజిరి తండాకు చెందిన సరితకు రూ.16వేలు, సుగుణకు 14వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నాయకులు చంద్రాగౌడ్, కిషన్‌రెడ్డి, విజయ కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి,ఏప్రిల్ 21: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు మండలంలోని వెల్మకన్న గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్‌కు రూ.52500, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తునికి లతకు రూ. 20500, పాంపల్లి గ్రామానికి చెందిన మీనాక్షికి రూ.16500 మంజూరైన చెక్కులను మండల కేంద్రంలో ఎమ్మెల్యే అందజేశారు.

ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

రైతులు పండించే ప్రతి ధాన్యం గింజకూ ప్రభుత్వం బోనస్ తప్పని సరిగా ఇవ్వాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో చిట్కుల్, చండూర్, చిలిపిచెడ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం ప్రేమలత, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

చెక్కును బీఆర్ఎస్ నేతలు నరేందర్‌రెడ్డి, ఖాసీమ్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే

కొల్చారంలో

కొల్చారం, ఏప్రిల్ 21 : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మండల పరిధిలోని కొల్చారం, అప్పాజి పల్లి, పోతంశెట్టి పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

బీటీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, ఏప్రిల్ 21 : మండలంలోని బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 5.89కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారంమండలంలోని పలు గ్రామాల్లో ప్రారంభించారు. ముట్రాజ్ పల్లినుంచి కుషన్‌గడ్డ తండా వరకు 1.9కిలోమీటర్లకు రూ. కోటి డెబ్బై ఐదు లక్షలు, ముట్రాజ్ పల్లి నుంచితాల్ల గడ్డ తండావరకు 2.5 కి.మీటరులకు రూ. కోటి ఎనిమిది లక్షలు, బుజిరంపేట నుంచి రంగంపేట్ వయా ఎర్రమట్టి తండావరకు 4.3 కి.మీ. రూ. 3.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మనోహరాబాద్ : దండుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణరెడ్డి ,అధికారులు

మనోహరాబాద్, ఏప్రిల్ 21 : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి, తూప్రాన్ పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి స్రవంతి, ఇన్‌చార్జి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఏప్రిల్ 21 : మండలంలోని చల్మెడ శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి ప్రారంభించారు. నాణ్యతాప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించాలని నర్సింహారెడ్డి రైతులకు సూచించారు. మాజీ ఉపసర్పంచ్ రమేశ్, ఆలయ డైరెక్టర్ రాజయ్య, రైతులు మల్లేశం, బాగ య్య, బాబు, రాజు ఉన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, ఏప్రిల్ 21 : రామాయంపేట మండలంలోని కోనాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కరికె విజయలక్ష్మి, డైరెక్టర్లు ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు జరుపాలన్నారు. దళారులను ఆశ్రయించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మామి డి సిద్ధిరాములు, నందు మైపాల్‌రెడ్డి, గడ్డం సురేశ్, రాంచంద్రారెడ్డి, రాములు, కమ్మరి హరికిషన్, నర్సింహులు ఉన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, ఏప్రిల్ 21. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించి ఆర్థికంగా లాభం పొందాలని వెల్దుర్తి పీఏసీఎస్ సీఈవో సిద్ధయ్య రైతులకు సూచించారు. మండలంలోని యశ్వంతరావుపేటలో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

మెదక్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : హవేళీఘనపూర్ మండలంలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో తీసుకువచ్చామని అదనపు కలెక్టర్ నగేశ్ తెలిపారు. సోమవారం హవేళీఘనపూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేశ్ బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి, కూచన్‌పల్లిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వ రితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ నగేశ్ ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

భర్తను హత్య చేసిన భార్య

పాపన్నపేట, ఏప్రిల్ 21 : రోజు మద్యం తాగి వస్తున్నాడని భర్తను భార్య హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని నామాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన గొల్ల జోగయ్య(51) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజులుగా మద్యానికి బానిసగా మారాడు. రోజు మద్యం తాగి ఇంటికి రావడంతో గొడవలు జరుగుతున్నాయి. విసుగు చెందిన భార్య నాగమ్మ ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చిన్న కూతురుతో కలిసి జోగయ్య మెడకు చీరతో ఉరి బిగించి హత్య చేసింది. కూతురు అతని కాళ్లు పట్టుకోగా నాగమ్మ గొంతుకు ఉరి బిగించింది. సాయంత్రం సమయంలో పొరుగున ఉన్నవారు జోగయ్య పడి ఉన్నాడని గమనించి చికిత్స కోసం మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. బంధువులకు విషయం తెలుపడంతో వారు అక్కడికి చేరుకొని పరీక్షించగా జోగయ్య మెడకు కమిలిన గాయం కనిపించింది. అనుమానం వచ్చి భార్య నాగమ్మను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి సోదరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బట్టల వ్యాపారి అదృశ్యం